# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## ఘనంగా యూత్ కాంగ్రెస్ దినోత్సవ వేడుకలు

### -రాజకీయంలో యువత పాత్ర కీలకం : నవీన్ రెడ్డి



**మధిర ఆగస్టు 9(నినాదం ప్రతినిధి) :** యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు,వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేసి యువజన కాంగ్రెస్ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లుసూరంశెట్టి కిషోర్ చావా వేణు తదితరులు కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచారు.మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డిఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమని, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు మరింత చురుకైన పాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందుల పవన్,మండల ఉపాధ్యక్షులు సాలిక సురేష్,నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ఆవుల మురళి యేసుపోగు సుధీర్ దోర్నాల సాయి షేక్ బాజీ వాల్మీకి పవన్ కొప్పుల భరత్ రెడ్డి కత్తి పుల్లారావు పోచేపల్లి గోపి సుభాష్ జువాజీ రాజేష్ కట్టారపు శివ జడ గోపి షేక్ జానీ షేక్ జాంగిర్ నకిరికంటి గోవిందు తదితర యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

### -సాంస్కృతిక నృత్యాలు ర్యాలీ

### -అంగరంగ వైభవంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం



**ములకలపల్లి, ఆగస్టు 09 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి కేంద్రంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసి కొమ్ము నృత్యాలు,సాంప్రదాయ నృత్యాలతో బారి సాంస్కృతిక ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆదివాసి సేన కార్యాలయ సభ స్థలం ప్రాంగణం లో ఆదివాసి సంఘాల జేఏసీ జెండా ను ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.మండల వ్యాప్తంగా ఉన్నటువంటి సర్పంచ్ లు,పెద్దలు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హాజరు అయిన తెలంగాణ ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది ఊకె రవి,ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ అధికార ప్రతినిధి సోయం కన్న రాజు పాల్గొని మాట్లాడుతూ.అన్ని ఆదివాసి సంఘాలు కలవడం శుభపరిమణమని అలాగే ఆదివాసి హక్కులు చట్టాలు అమలు కోసం ప్రతి ఒక్కరు పోరాటం చేయవలసిన అవసరం ఉన్నదని,అలాగే చట్టాల అమలు కోసం కోట్లాడవలసిన అవసరం ఉందని తెలియజేసారు.రోజు రోజుకు హక్కులు కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న అన్ని సర్పంచ్ లు చంద్రలేఖ,వాడే రాములు,సోడే చైతన్య,కోర్స ఆదిలక్ష్మి,మాజీ సర్పంచ్ లు,మాజీ ప్రజాప్రతినిధులు, జేఏసీ నాయకులు కొండ్రు సుందర్ రావు,మడకం చిరుమప్ప,కారం సుధీర్,వాడే నరసింహారావు,పాయం నరసింహారావు, మడకం శ్రీను,సోడే శ్రీను,దుబ్బ భాస్కర్,కీసరి నాగేష్,పద్దం నరేష్ తదితరులు,యువత,మహిళలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

### -నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

### -రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి



**కూసుమంచి, ఆగస్టు 9(నినాదం న్యూస్):**
ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఖమ్మం రూరల్ ఏసీపీ బి. తిరుపతి రెడ్డి అన్నారు. కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ఉద్యోగులు, గ్రామ పాలక మండలి సభ్యులను ఏసీపీ తిరుపతి రెడ్డి శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా పనిచేస్తాయని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంతో పాటు, నేరాలను అరికట్టేందుకు పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.కూసుమంచి మండలంలోని ప్రతి గ్రామ సర్పంచ్ నరసింహులగూడెం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని తమ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏసీపీ సూచించారు. ప్రజల భద్రత కోసం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్ఐ నాగరాజు, నరసింహులగూడెం సర్పంచ్, గ్రామ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల విద్య, హక్కులు,

# సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

- గిరిజన సంక్షేమానికి రూ.18 వేల కోట్లకు పైగా నిధులు
- ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్





**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 8 (నినాదం) :**
ఆదివాసీ సమాజం చేసిన త్యాగాలను స్మరించు కుంటూ వారి హక్కులను కాపాడటంతో పాటు ఆత్మగౌరవం, విద్య, ఉపాధి, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్ష ణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి అడ్లూరి తెలిపారు.ప్రపంచ ఆది వాసీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బంజా రాహిల్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 18 వేల కోట్లకు పైగా నిధులు కేటా యించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోం దన్నారు. ఇందులో విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు అందించే డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడంతో పాటు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు త్వరలో మరింత మెరుగైన నాణ్యత కలిగిన కాస్ట్యూమ్స్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గిరిజన విద్యార్థులు పాఠశాల విద్యతోనే పరిమితం కాకుండా ఉన్నత విద్య, ఉన్నత చదువుల వరకు అత్యుత్తమంగా రాణించేలా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర గిరిజన విద్యార్థులకు సంబంధించిన పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ బకాయిల విడుదలకు చర్యలు తీసుకుంటామని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి ఇటీవల హామీ ఇచ్చారని తెలిపారు.గిరిజన హక్కులు, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బీఎం సంతోష్ మాట్లాడుతూ, గిరిజనుల అటవీ హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, గిరిజన సంస్కృతి-- సంప్రదాయాల పరిరక్షణ, మహిళల గౌరవం, సాధికారత, ఆరోగ్యం, అభివృద్ధి వంటి అంశాలకు శాఖ ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందన్నారు.గిరిజనుల సాంప్రదాయ జ్ఞానం, జీవన విధానం, కళలు, భాషలు, ఆచారాలను భావితరా లకు అందించేందుకు ఆధ్వర్యంలో సంస్కృతి పరిరక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.


**రిజర్వేషన్లతో గిరిజనుల అభివృద్ధి...**
మాజీ ఎంపీ శ్రీ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ, సమతల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి జిల్లాలో గిరిజన జనాభా ప్రాతిపదికన కనీసం ఒక శాసనసభ స్థానాన్ని కల్పించే దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2014కు పూర్వం ఉన్న గిరిజన ఏజెన్సీ ప్రాంతాల వ్యవస్థను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.శ్రీ రాములు నాయక్ మాట్లాడుతూ, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ హయాంలో లంబాడీలకు కల్పించిన రిజర్వేషన్ల వల్ల ఆ సమాజం విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు తదితర రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు.సామేల్ మాట్లాడుతూ, గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు గిరిజనేతరుల అక్రమ ప్రవేశం, భూముల ఆక్రమణ వంటి అంశాలపై కఠినమైన నియంత్రణ అవసరమన్నారు.

**సంప్రదాయ మూలాలను కాపాడుకోవాలి...**
క్రార్ ఛైర్మన్ శ్రీ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ, గిరిజన సమాజం వేల సంవత్సరాలుగా కాపాడుకుంటూ వస్తున్న సంప్రదాయాలు, ఆచారాలు, కళలు, భాషలు, జీవన విధానాల మూలాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఎమ్మెల్సీ శ్రీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, గిరిజన సమాజంలో విద్య ద్వారానే శాశ్వతమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి గిరిజన కుటుంబం తమ పిల్లలను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. సీతాలక్ష్మి మాట్లాడుతూ, ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలను కేవలం నగరాలకే పరిమితం చేయకుండా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఇతర పాఠశాలల్లో కూడా ఘనంగా నిర్వహించాలని సూచించారు. తద్వారా విద్యార్థులకు గిరిజన చరిత్ర, సంస్కృతి, వారసత్వంపై అవగాహన కల్పించవచ్చన్నారు. గిరిజన విద్యార్థులు స్పేస్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో కూడా ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు.

**ఏజెన్సీ ప్రాంతాల్లో నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి**
మాజీ కేంద్ర మంత్రి, ఎంపీ శ్రీ బలరాం నాయక్ మాట్లాడుతూ, ఆదివాసీ దినోత్సవాన్ని ఒక కొత్త సంకల్పానికి ప్రారంభదినంగా భావించాలని అన్నారు. ఈ రోజునే వచ్చే ఏడాదికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, దానిని విజయవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గిరిజన ప్రాంతాల్లో అర్హులైన కుటుంబాలకు మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**తొమ్మిది మంది ప్రముఖులకు సన్మానం....**
ఆదివాసీ సమాజం, గిరిజన సంక్షేమం, విద్య, సంస్కృతి, హక్కుల పరిరక్షణ తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన తొమ్మిది మంది ప్రముఖులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, కళాకారులు, ఉద్యోగులు, వివిధ గిరిజన సమాజాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదివరాహస్వామి జయంతోత్సవాలను విజయవంతం చేయండి



**కమాన్ పూర్ ఆగస్టు 09 (నినాదం):**
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో వెలసిన సుప్రసిద్ధ స్వయంభూ శ్రీ ఆదివరాహస్వామి జయంతోత్సవాలను ఈ నెల 23 నుంచి 26 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంతారెడ్డి, ప్రధాన అర్చకులు వరప్రసాదాచార్యులు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

**ఉత్సవాల వివరాలు..**

ఆగస్టు 23: విష్ణుసహస్రనామ పారాయణం, అంకురార్పణ, రక్షాబంధనం, మృత్సంగ్రహణం.

ఆగస్టు 24: నిత్యాభిషేకం, గోపూజ, ఆదివరాహ హోమం.

ఆగస్టు 25: శ్రీ ఆదివరాహస్వామి వారి కల్యాణ మహోత్సవం.

ఆగస్టు 26: జయంతి సందర్భంగా అష్టోత్తర శతనామావళి, 108 కలశాలతో మహా అభిషేకం, పూర్ణాహుతి. తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచిగా శ్రీధర్ బాబు

- -పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్
- -టీ-ఫైబర్ ద్వారా ఏటా రూ. 1,000 కోట్లు ఆదా
- -మంథనిలో రూ. 1,000 కోట్ల అభివృద్ధి పనులు



**కమాన్ పూర్, ఆగస్టు 09 (నినాదం):**
తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిక్సూచిగా నిలుస్తున్నారని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ కొనియాడారు. ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి టీ-ఫైబర్ ద్వారా వేగవంతమైన ఇంటర్నెట్, డిజిటల్ విద్య, వైద్యం మరియు ప్రభుత్వ సేవలను ఇంటింటికీ అందించడానికి మంత్రి శ్రీధర్ బాబు విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సుమారు రూ. 1,000 కోట్లు ఆదా కానుండగా, గ్రామీణ తెలంగాణ డిజిటల్ విప్లవానికి నాంది పలుకుతుందన్నారు.అలాగే మంథని నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 700 కోట్ల వ్యయంతో కోకా కోలా పరిశ్రమ ఏర్పాటుతో పాటు, నియోజకవర్గంలో మొత్తం రూ. 1,000 కోట్ల మేర వివిధ అభివృద్ధి, మౌలిక వసతుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రోడ్లు, విద్య, పారిశ్రామిక అభివృద్ధి, డిజిటల్ కనెక్టివిటీకి ప్రాధాన్యమిస్తూ మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని గాండ్ల మోహన్ అన్నారు.

# భూతగాదాలో ఇరు వర్గాల ఘర్షణ



**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం):** వీణవంక మండలం లక్ష్మాజిపల్లి గ్రామంలో ఐదు గుంటల భూమికి సంబంధించిన వివాదం ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ కుటుంబానికి చెందిన రజితకు కాలికి తీవ్ర గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు బాధితులు తెలిపారు.బాధితుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. తమకు సంబంధించిన ఐదు గుంటల భూమి విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతోందన్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుని దాడి జరిగినట్లు పేర్కొన్నారు. దాడిలో తన భార్య రజిత పై సర్పంచ్ శ్రీనివాస్ దాడి చేయగా కాలుకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు.ఈ భూమి వివాదానికి సంబంధించి గ్రామ పెద్దమనుషుల సమక్షంలో 2015లో జరిగిన ఒప్పందానికి సంబంధించిన పత్రం తమ వద్ద ఉందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. అయినప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. తమకు న్యాయం చేయడంతో పాటు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ వల్ల తమ కుటుంబానికి ప్రాణభయం ఉందని బాధితులు ఆరోపించారు.ఈ భూ వివాదంపై పోలీసులు విచారణ జరిపి, ఇరు వర్గాల వాదనలు మరియు అందుబాటులో ఉన్న పత్రాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.


## దేశభక్తిని పెంపొందించే పాటలను రూపొందించాలి

### -మేకల శ్రీధర్ యాదవ్



**కమాన్ పూర్ ఆగస్టు 09 (నినాదం):**
యువతలో దేశభక్తి భావాలను పెంపొందించేలా ప్రత్యేక గీతాలను రూపొందించాలని ఎన్సీపీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ పిలుపునిచ్చారు. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ప్రముఖ డాన్స్ మాస్టర్ పులిపాక దేవా ఆధ్వర్యంలో తెరకెక్కిస్తున్న 'వందేమాతరం' దేశభక్తి గీతం షూటింగ్ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ.. సమాజానికి స్ఫూర్తినిచ్చేలా పులిపాక దేవా మరిన్ని దేశభక్తి పాటలను నిర్మించాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఈ పాటను ఆదరించి విజయం చేకూర్చాలని కోరారు. గుండారం శివారులోని రిజర్వాయర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాల్లో ఈ పాట చిత్రీకరణ సాగింది. ఈ పాటలో దాసరి రామస్వామి, జబ్బార్ ఖాన్, వీర్ల ప్రశాంత్, మ్యాజిక్ శశి, తేజావత్ పవన్ కళ్యాణ్, ఆసంపల్లి సౌమ్య, మడిపోజు మౌనిక, మడిపోజు మానస, గుగులోతు ఝాన్సీ, శివ, ఉప్పు నారాయణ తదితరులు నటించారు.

## మిత్రుడికి ఆర్థిక సహాయం అందజేత



**లక్ష్మణ్‌చందా, ఆగస్టు 09 ( నినాదం):**
విద్యుత్ స్తంభం పైనుంచి పడి గాయపడిన లక్ష్మణ్ చందా మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన భీమేష్‌కు వడ్యాల్ పదవ తరగతి 2000-01 విద్యా సంవత్సరం మిత్ర బృందం ఆదివారం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.మిత్రులు కలిసి సేకరించిన రూ.27,100 నగదును బాధిత కుటుంబానికి ఇచ్చారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, కష్టకాలంలో తోడుగా నిలబడటం తమ బాధ్యతగా భావించామని తెలిపారు.

## మండల వాసులకు తప్పిన పెను ప్రమాదం

**తల్లాడ ఆగస్టు 9(నినాదం ):**
ఏన్కూర్ మండల పరిధిలోని నాచారం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన భక్తులు నాచారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా కారు మార్గమధ్యంలోని వాగు వరదల్లో చిక్కుకుంది. రోడ్డు మరమ్మతుల దృష్ట్యా అప్రోచ్ రోడ్డు నుండి రావడం ప్రమాదానికి కారణమైంది.వరదలో చిక్కుకున్న కారు నుండి మహిళ ఒక్కసారి కిందకు దిగటంతో వరదల్లో కొట్టుకుపోతుంది. ఆ మహిళలను వెంటనే స్థానికులు కాపాడారు. ట్రాక్టర్ సహాయంతో కారును బయటికి లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. కారులోని వ్యక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

సోమవారం, తెలంగాణ
10 ఆగస్టు 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## ఘనంగా బోనాల వేడుకలు





**రాజేంద్రనగర్, ఆగస్టు 9 (నినాదం):** నార్సింగి సర్కిల్ మణికొండ, నెక్నాంపూర్ డివిజన్ల పరిధిలో బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆదివారం నెక్నాంపూర్‌లోని పలు శ్రీ నల్లపోచమ్మ అమ్మవార్ల దేవాలయాలను మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి స్థానిక నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. వారు మాట్లాడుతూ "బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని, అమ్మవారి ఆశీస్సులతో మణికొండ మున్సిపాలిటీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని" వ ఆకాంక్షించారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవాలయాలన్నీ భక్తుల కోలాహలంతో, పోతురాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలతో భక్తిభావం ఉట్టిపడేలా కనిపించాయి. ఈ కార్యక్రమంలో మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, నార్సింగ్ మార్కెట్ డైరెక్టర్ కుమార్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు మిత్రుల ఆర్థికసాయం



**కొడంగల్, ఆగస్టు 09(నినాదం):** తోటి మిత్రుడు విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో కలత చెందిన మిత్రులు ఆఖరి సాయంగా భావించి మృతుని అంత్యక్రియలకు 31 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. లగచర్ల గ్రామానికి చెందిన రమేష్ గౌడ్ విద్యుత్ షాక్ తో మృతిచెందారు. ఆర్థిక సాయం అందించిన వారిలో ఉపసర్పంచ్ బోగమోని మహేష్, రమేష్ శంకర్, రాజు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేకల శ్రీనివాసులును అకారణంగా కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి మైపాల్**



**వికారాబాద్, ఆగస్టు 9(నినాదం ):** బూరుగుపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ పై భూ తగాదాల విషయంలో అకారణంగా కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకొని వారిని విధులనుండి, నుండి తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం మోమిన్ పేట పోలీస్ స్టేషన్ లో బూరుగుపల్లి గ్రామానికి చెందిన మేకలశ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ బూరుగుపల్లి గ్రామ శివారులో ఆంధ్ర ప్రాంతానికి చెందిన కృష్ణంరాజు, అతని కుమారుడు విక్రమ్ రాజు లు, మేకల శ్రీనివాస్ కుటుంబ సభ్యుల మధ్య భూతగాదాల విషయంలో పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించి మేకల శ్రీనివాసును రిమాండ్ కు తరలించే సమయంలో మార్గమధ్యలో కొట్టి క్రూరంగా హింసించిన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. మేకల శ్రీనివాస్ పై అకారణంగా దాడి చేసి గాయపరిచిన పోలీసులపై, కృష్ణంరాజు, విక్రమ్ రాజులపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి, బాధితుని కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, మహేందర్, మాసయ్య, బాబు, కే బాబు, మానయ్య, రైతు సంఘం ఏఐకేఎంఎస్, అంబేద్కర్ యువజన సంఘం, ఏబీపీఎస్, సిఐటియు సంఘాలు పాల్గొన్నారు.


## అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి: ఆర్కల కామేష్ రెడ్డి



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 9, (నినాదం):** అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మీర్ పెట్ సర్కిల్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్కల కామేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లెలగుడలో జరిగిన బోనాల ఉత్సవాలలో కామేష్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనాలను సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు.

## అమ్మవారు ప్రజలను.. చల్లంగా చూడమ్మా

**మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**



**జవహర్ నగర్, ఆగస్టు 9 (నినాదం):** అమ్మవారు... ప్రజలను ఆనందంగా చూడమ్మా, అని తెలంగాణలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనికి ఈసారి సర్కిల్ ఉమ్మడి జవహర్ నగర్ దేవేందర్ నగర్ లోని అమ్మవారికి ఆదివారం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాజీ మేయర్ మేకల కావ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పండుగలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలంగాణలో బోనాల జాతర పెద్దదని అన్నారు. బిఆర్ఎస్ ప్రజల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నేరుస్తుందని గుర్తు చేశారు. అనంతరం కార్యకర్తలను ఉత్సాహ పరచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల ముదిరాజ్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జట్టా శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్, మాజీ కార్పొరేటర్ సంగీత రాజశేఖర్, పల్లపు రవి, సిద్దుల యాదవ్, సతీష్, దేవేందర్ నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వ సమాజ నిర్మాణమే లక్ష్యం

**కుల వివక్ష, మత దురహంకారానికి చరమగీతం పాడాలి**

**ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల నాగరాజు**




**పెబ్బేరు, ఆగస్టు 09 (నినాదం):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం పెబ్బేరు మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ఇన్‌చార్జి మీసాల నాగరాజు మాదిగ, అధ్యక్షత వహించారు. మాలపల్లి మాజీ ఎంపీటీసీ మన్యం మాదిగ, సమావేశాన్ని సమన్వయం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్‌చార్జి కొమ్మువారి మస్తాన్ మాదిగ, మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు మరింత విస్తృతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కుల వివక్ష సమాజానికి మచ్చ దేశంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న కుల వ్యవస్థ కారణంగా అనేక వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిపోయాయని మస్తాన్ మాదిగ అన్నారు. పుట్టుక ఆధారంగా మనిషి స్థాయిని నిర్ణయించే ఆలోచనా విధానం మారాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఒక మనిషిని అతని కులం లేదా మతం ఆధారంగా అంచనా వేయడం మానవత్వానికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కు ఉందని, సమాజంలో చివరి వ్యక్తికి కూడా న్యాయం అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కుల వివక్షను ఎదుర్కొంటున్న వర్గాలకు అండగా నిలవడం ఒక్క ఉద్యమం లేదా ఒక్క సంఘం బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. పరస్పర గౌరవం, సోదరభావం, మానవత్వం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రజా సమస్యలే ఉద్యమాలకు ప్రాతిపదిక**

ఈ సందర్భంగా మన్యం మాదిగ, మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు కేవలం సమావేశాలు, ప్రకటనలకే పరిమితం కాకూడదని మస్తాన్ మాదిగ అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే దిశగా కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, గృహాలు, భూమి సమస్యలు, ఉపాధి, విద్య, వైద్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, విద్యార్థుల సమస్యలు, నిరుద్యోగ యువత సమస్యలు తదితర అంశాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హక్కులు, అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులకు వాటి ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రజలతో కలిసి శాంతియుత, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలు కొనసాగించాలి.

**గ్రామస్థాయి కమిటీలే ఉద్యమానికి వెన్నెముక**

మీసాల నాగరాజు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల కమిటీలు రద్దైన నేపథ్యంలో అన్ని గ్రామాల్లో నూతన కమిటీల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని మస్తాన్ మాదిగ పిలుపునిచ్చారు. గ్రామ కమిటీలు కేవలం సంస్థాగత వ్యవహారాలకే పరిమితం కాకుండా ప్రజా సమస్యలను గుర్తించే వేదికలుగా పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని, వాటి పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించాలని అన్నారు. సంస్థాగత నిర్మాణం బలంగా ఉన్నప్పుడే ప్రజా సమస్యలపై సమర్థవంతమైన పోరాటాలు నిర్వహించగలమని పేర్కొన్నారు. అన్ని అనుబంధ విభాగాలను పునర్నిర్మించి ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలో మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. యువతే భవిష్యత్ శక్తి నూతన విద్యార్థి, యువతరాన్ని ఉద్యమంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని మస్తాన్ మాదిగ అన్నారు. యువతలో అపారమైన శక్తి, ఆలోచనా సామర్థ్యం, మార్పు తీసుకొచ్చే సామర్థ్యం ఉందన్నారు. యువత కేవలం వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితం కాకుండా సమాజం పట్ల బాధ్యతను గుర్తించాలని సూచించారు. గ్రామాల్లో విద్యార్థులు, యువతతో సమావేశాలు నిర్వహించి సామాజిక సమస్యలు, రాజ్యాంగ విలువలు, మానవ హక్కులు, విద్య ప్రాముఖ్యత, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. యువతను క్రమశిక్షణ, సేవా భావం, సామాజిక బాధ్యత, సమానత్వ దృక్పథంతో తీర్చిదిద్దితే భవిష్యత్తులో బలమైన సామాజిక నాయకత్వం తయారవుతుందని అన్నారు. కొత్త తరాన్ని ఉద్యమంలోకి తీసుకొచ్చి క్షేత్రస్థాయిలో పనిచేసే శక్తివంతమైన బృందంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మార్పీఎస్ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**విద్య అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయుధం**

ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని అధిగమించడానికి విద్యే ప్రధాన మార్గమని మస్తాన్ మాదిగ అన్నారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకుండా ప్రభుత్వ విద్యా పథకాలు, ఉపకార వేతనాలు, ఇతర అవకాశాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. విద్య వల్ల హక్కులపై అవగాహన పెరుగుతుందని, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు. అందువల్ల విద్యార్థుల సమస్యలను కూడా ఉద్యమంలో ప్రధాన అంశంగా తీసుకోవాలి.

**మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి**

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని మస్తాన్ మాదిగ అన్నారు. మహిళలకు విద్య, ఉపాధి, భద్రత, గౌరవం, నిర్ణయాధికారంలో సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలపై వివక్ష, హింస, అవమానకరమైన వ్యవహారాలకు సమాజం మొత్తం వ్యతిరేకంగా నిలవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వావలంబన సాధించినప్పుడే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజ్యాంగ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మస్తాన్ మాదిగ అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. హక్కులను కోరుకోవడంతో పాటు ఇతరుల హక్కులను గౌరవించడం కూడా ప్రజాస్వామ్య బాధ్యత అని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడడం పౌరుల హక్కు అని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు బలపడితేనే సామాజిక అసమానతలు తగ్గి సమానత్వ సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది.

**మహనీయుల ఆశయాలు ఆచరణలోకి రావాలి**

సామాజిక న్యాయం కోసం జీవితాలను అంకితం చేసిన మహనీయుల ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని మస్తాన్ మాదిగ అన్నారు. మహనీయులను కేవలం జయంతులు, వర్ధంతుల సందర్భంగా స్మరించుకోవడం కాకుండా వారి ఆలోచనలను సమాజంలో ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. పేదలు, అణగారిన వర్గాలు, బలహీన వర్గాలకు అండగా నిలవడం, విద్యను ప్రోత్సహించడం, వివక్షకు వ్యతిరేకంగా పోరాడడం, మానవత్వాన్ని పెంపొందించడం వంటి విలువలను యువతలో పెంచాలి అన్ని అన్నారు.

**మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానం.!**

ఎమ్మార్పీఎస్ జతీయ నాయకులు మంద నరసింహ, మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ వచ్చిందని మస్తాన్ మాదిగ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధనతో పాటు మాదిగలు, పేదలు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ఉద్యమ ప్రస్థానంలో సాధించిన విజయాలను కాపాడుకుంటూనే భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.

**సామాజిక ఐక్యతే సమాజానికి బలం.**

కుల, మత, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా ప్రజల మధ్య సామాజిక ఐక్యతను పెంపొందించాల్సిన అవసరం ఉందని మస్తాన్ మాదిగ అన్నారు. ఒక వర్గం సమస్యను మరో వర్గం తమ సమస్యగా భావించి స్పందించినప్పుడే నిజమైన మానవత్వం, సోదరభావం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సమాజంలో ద్వేషాన్ని పెంచే ఆలోచనలకు దూరంగా ఉండాలని, పరస్పర గౌరవం, సహనం, సోదరభావం, మానవత్వాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. బలహీన వర్గాలకు అండగా నిలవడం, అన్యాయాన్ని ప్రశ్నించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు.

**ప్రజల కోసం నిరంతర పోరాటమే మా లక్ష్యం**

ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఉద్యమ నిర్మాణమే తమ లక్ష్యమని మస్తాన్ మాదిగ స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసి ప్రజా సమస్యలపై సమర్థవంతమైన పోరాటాలు నిర్మించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. సమాజంలో చివరి వ్యక్తికి కూడా న్యాయం అందే వరకు పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని, సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, గంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద నరసింహ మాదిగ, గుమ్మడం గ్రామ నాయకులు బొల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం

- ఈ ప్రాంతంతో తనకు గత 12 సంవత్సరాలుగా అనుబంధం ఉంది
- ఇంకుడు గుంతలకు ప్రాధాన్యం ఇద్దాం
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 9, (నినాదం):** కాలనీల అభివృద్ధిలో కాలనీ సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం అని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆర్కే పురం డివిజన్ లో నీ అల్కాపురి కాలనీ అసోసియేషన్ వారు నిర్వహించే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీల అభివృద్ధికి ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్నప్పటికీ కాలనీ సంక్షేమ సంఘం ముందుకు వచ్చి అభివృద్ధి పనులలో అధికారులకు సూచనలు ఇచ్చి కాలనీలకు కావలసిన సదుపాయాలను దగ్గరుండి చూసుకుంటే భవిష్యత్తులో కాలనీలకు ఎలాంటి సమస్య లేకుండా ఎక్కువ కాలం మన్నిక తో ఉంటాయన్నారు. పలు కాలనీ సంక్షేమ సంఘం వారు తమ దృష్టికి సమస్యలు, సీసీ కెమెరాలు కావాలని అడిగారని మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి నెల లోనే పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు . అల్కాపురి కమిటీ హాల్ కు ఏసి ఏర్పాటు చేసుకుందామని అన్నారు. ఏసి ఏర్పాటు చేసుకుంటే చిన్నచిన్న ఫంక్షన్లు కూడా చేసుకోవచ్చని, ఫంక్షన్ లు చేసుకోవడం వల్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థికంగా బలపడుతుందని అన్నారు. ఆర్కేపురం డివిజన్లో ఉన్న టెంపుల్స్ మరి ఎక్కడ లేవని ,అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ ప్రాంతంతో తనకు గత 12 సంవత్సరాలుగా అనుబంధం ఉన్నదని, తాను అధికారంలో లేకున్నా తనను ఆదరించారని పేర్కొన్నారు. ఏ సమస్య ఉన్న తనను సంప్రదిస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన అల్కాపురి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, సెక్రటరీ కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరేందర్, జాయింట్ సెక్రెటరీ సైదారావు, ట్రెజరర్ కృష్ణయ్య, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్, నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ , డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, గొడుగు శ్రీనివాస్, కొంద్ర శ్రీనివాస్, సాజిద్, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లో రాణించాలి

**యువతే దేశానికి భవిష్యత్**

**కాక్రోచ్ జనతా సమూహమే ఉదాహరణ**

**జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్**



**జవహర్ నగర్, ఆగస్టు 9 ,(నినాదం):** యువతే దేశానికి భవిష్యత్తు అని ముఖ్యంగా యువత ప్రస్తుత తరుణంలో రాజకీయాల్లో రాణించాలని... కాక్రోచ్ సమూహమే దీనికి ఉదాహరణ అని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ అజయ్ పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో ఘనంగా యూత్ కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్ తదితరులు హాజరై జవహర్ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం యూత్ కాంగ్రెస్ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను రాజకీయాల్లో భాగస్వామ్యం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులకు సూచించారు. యువతే దేశానికి భవిష్యత్తు అని ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలని సూచించారు. యువతే ప్రస్తుతం బంగారు భవిష్యత్తు అని దీనికి ఉదాహరణ ఇటీవల జరుగుతున్న పరిణామాలే అని కాక్రోచ్ జనతా పార్టీ సమూహపు తెగువే ప్రస్తుత ఉదాహరణ అన్నారు. అనంతరం ఆదర్శ ఓల్డ్ ఏజ్ హోమ్ ను సందర్శించి వృద్ధులకు పండ్లు ఫలహారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మాట్ల వినయ్, నాయకం భాస్కర్, బాలకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు అజయ్, సోమేశ్వర్, సాయి కృష్ణ మహేందర్ శివ కార్తీక్ శ్రీకాంత్ బిట్టు యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**చేర్యాల ఆగస్టు 9 (నినాదం):** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్నిపురస్కరించుకొని నిర్వహించనున్న హర్ ఘర్--తిరంగా యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీ వింధ్య జూనియర్ కాలేజీలో బీజేపీ మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బల్ల శ్రీనివాస్ విచేసి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని కోరారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ నెల 12న చేర్యాల మండల కేంద్రంలో నిర్వహించనున్న తిరంగా యాత్రలో యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ఐక్యతను చాటే విధంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా దేశభక్తి భావనను మరింత బలోపేతం చేయాలని, స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి కాశెటి పాండు, బిజెపి సీనియర్ నాయకులు మన్నె సత్యవర్ధన్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, బీజేపీ మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి,అప్పల బాబు ,చల్ల బాల్రెడ్డి, సమ్మయ్య , బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల మనీష్, బీజేవైఎం నాయకులు, సోగాల మనోజ్ కుమార్, పొనబోయిన అనిల్ కుమార్, వెలుగుల వినయ్, బీజేపీ బూత్ అధ్యక్షులు గుంటి రాములు ,జాలిగామ రమేష్,కూరపాటి నర్సింహులు,కేతోజి సాయికుమార్ చారి, కుమార్,చేన్నమల్లు రాజు, మరబోయిన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక, ఆగస్టు 9 (నినాదం):** బోనాల పండుగను పురస్కరించుకుని దుబ్బాక మండలం పోతారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి బోనాల జాతరను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి తన సొంత గ్రామమైన పోతారంలో నిర్వహించిన బోనాల జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల పండుగ సందర్భంగా పోతారం గ్రామంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో బోనాలు తీసుకువచ్చి మహంకాళి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తన సొంత గ్రామంలో జరిగిన బోనాల జాతరలో ఎమ్మెల్యే పాల్గొనడంతో గ్రామస్తులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను ఆప్యాయంగా కలుసుకుని బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రప్రజలతో పాటు దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తరతరాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షిస్తూ వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ నాయకులు కిషన్ రెడ్డి జనార్దన్ రెడ్డి గ్రామ ప్రజలు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## పత్తిపాక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**ధర్మారం ఆగస్టు 9 (నినాదం):**
మండలంలోని పత్తిపాక గ్రామంలో ఈరోజు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పత్తిపాకలో 2006--2007 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో గడిపిన విద్యార్థి దశ, స్నేహితులతో కలిసి చదువుకున్న రోజులు, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు కూడా తమ పూర్వ విద్యార్థులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, వారు వివిధ రంగాల్లో అభివృద్ధి చెందడం గర్వకారణమని తెలిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాల తమ జీవితానికి పునాది వేసిన ప్రదేశమని, తమ విజయాల వెనుక ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో ఉందని పేర్కొన్నారు. పాఠశాలతో తమ అనుబంధాన్ని కొనసాగిస్తూ, భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా పాత స్నేహాలు మరోసారి చిగురించడంతో పాటు, పూర్వ విద్యార్థులు--ఉపాధ్యాయుల మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడింది. కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో 2006--2007 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, బైరి చంద్రశేఖర్ ప్రవీణ్ సాగర్ జీవన్ ఆనంద్ విజయ్ దివ్య జమున కవిత సుజాత పద్మ మరియు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మా ప్రాణాలతో ఆడుకుంటున్న రాజకీయ నాయకులు

**-ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**వెల్దుర్తి, ఆగస్ట్ 9 (నినాదం):**
మాసాయిపేట మండల పరిధిలోని బొమ్మరం గ్రామపంచాయతీ శివారులోని గల్ఫ్ కంపెనీ వెళ్లే మట్టి రోడ్డు మార్గం లింక్ కలిపే తూప్రాన్ వెల్దుర్తి, వరకు కలుపుతుంది కొన్ని సంవత్సరాలు తరబడి నాసికమైన పనులకు కాంట్రాక్టర్లు మట్టి రోడ్లు వేసుకొని డబ్బులు సంపాదించుకోవడం ఆనవాయితీగా వస్తుంది మధ్యలో కిలోమీటర్ దూరంలో గల్ఫ్ కంపెనీ వరకు డాంబర్ రోడ్డు వేయడం మర్చిపోయారు ద్విచక్ర వాహనం విద్యార్థులు పనుల మీద వ్యాపారస్తులు ఉద్యోగులు వెళ్లడం చాలా ఇబ్బందిగా మారిందని ప్రజలు కార్మికులు ఇబ్బంది పడుతున్నారు అని ఆరోపిస్తున్నారు అనంతరం ఇప్పటికైనా బొమ్మరంకు నిధులు మంజూరైన బొమ్మరం నుండి గల్ఫ్ కంపెనీ వరకు రోడ్డు వేయాలని ప్రజలు కార్మికులు నిరుద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రజలలో తిరుగుతూ కార్యకర్తలకు సమావేశంలో ప్రస్తావిస్తుంటారు గ్రామ సర్పంచ్ లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా రోడ్లు మంచిగా ఉంటే ప్రజలు మంచిగా ఉంటారు క్షేమంగా ఇంటికి వెళతారు అప్పుడు గ్రామ అభివృద్ధి జరుగుతుంది అని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు అదేవిధంగా రోడ్లను బాగు చేస్తే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని తెలిపారు

## ఖిల వనపర్తిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



**ధర్మారం ఆగస్టు 9 (నినాదం) :**
మండలంలోని ఖిల వనపర్తి గ్రామంలో ఈరోజు ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు అలాగే 3 వేరే విధంగా ఉన్న వాహనాల కూడా ఆయన విధించారు గ్రామస్తులకు గంజాయి మత్తు పదార్థాల వాడకం వల్ల వచ్చే అనర్థాల గురించి ఎస్సై వివరించాడు రోడ్డు భద్రత పాటించడం సి సి టీవీ కెమెరాల ప్రాముఖ్యత మహిళల పట్ల నేరాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎస్సై 2 నరేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షర కుటుంబానికి అండగా ఆత్మీయ బంధం

**-రూ.17 వేల ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులు**




**భీమదేవరపల్లి, ఆగస్టు 9 (నినాదం):**
కష్టకాలంలో తోడుగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థులు. మండలంలోని మాణిక్యపూర్ గ్రామానికి చెందిన ఎలిగేటి ప్రవళిక--రమేష్ దంపతుల కుమార్తె అక్షర ఇటీవల మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రవళికతో కలిసి చదువుకున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థులు అక్షర కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి రూ. 17 వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అక్షర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చదువుకున్న రోజుల అనుబంధాన్ని మరచిపోకుండా, ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థుల మానవత్వాన్ని పలువురు అభినందించారు. ఆపదలో ఆప్తులుగా నిలిచిన ఆత్మీయతే నిజమైన బంధమని వారు చాటిచెప్పారు.

# సాహిత్య సమాలోచన గ్రంథాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి







**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం) :**
సుప్రసిద్ధ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నందిని సిద్ధారెడ్డి రచించిన సాహిత్య సమాలోచన గ్రంథాన్ని ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ సాహిత్య అకాడమీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై ఈ గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యానికి డాక్టర్ నందిని సిద్ధారెడ్డిఅందిస్తున్న సేవలను నిరంజన్ రెడ్డి అభినందించారు. సాహిత్యం సమాజానికి దిశానిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సభకుసు ప్రసిద్ధ సాహిత్యవేత్తలు ఆచార్య మృణాళిని, ఆచార్య కోయ కోటేశ్వర్, నాలేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**మల్హర్, ఆగస్ట్ 09 (నినాదం):**
కొయ్యూరు: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించు కొని కొయ్యూరు గ్రామంలో ఆదివాసీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు జెండా ఎగురవేసి, కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ హక్కులు, ఐక్యతను చాటుతూ నాయకులు, కార్యకర్తలు నినాదాలతో కార్యక్రమ ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఆదివాసీల హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, సంఘం సీనియర్ నాయకులు గడ్డం లచ్చయ్య, స్థానిక సర్పంచ్ కొండ రాజమ్మతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాగ్సన్పల్లిలో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ



**వెల్దుర్తి, ఆగస్టు 10 (నినాదం)**
మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని నాసాన్పల్లి గ్రామంలో శనివారం ముదిరాజులు ఐక్యతతో ముందుకు వచ్చి కర్ణాటకలోని బెంగళూరులో జరుగుతున్న బీసీ ఉద్యమం ఇంకా మద్దతు కోసం గ్రామ బిసి మురాజ్ సంగం ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం యువకులు జెండా ఆవిష్కరణ నిర్వహించారు ముదిరాజ్ యువకులు గొప్పగా వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ముదిరాజు యువత నాయకులు ఈ సందర్భంగా సత్యనారాయణ, రవి,మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో బీసీలమే ఉన్నామని, మా హక్కులు మాకు కావాలని రాజ్యాంగంలో రావలసిన మా హక్కులు రావాలని పోరాడుతామని అన్నారు అదేవిధంగా ఎన్నో సంవత్సరాల నుండి మా బీసీ బిడ్డలను వాడుకుంటూ ఎలాంటి అభివృద్ధిలో రిజర్వేషన్లు ప్రకారం నిధులు లేదు అని అన్నారు అనంతరం మా హక్కుల గురించి ఉద్యమం కర్ణాటకలో మా బిసి బిడ్డలు ముందుకు వెళ్లారు మా హక్కుల కోసం ఎంతకైనా పోరాడుతామని సాధించుకుంటాం అని జై ముదిరాజ్ జై నాకు నేనుముదిరాజ్ నినాదాలు చేస్తూ టపాసులు పేలుస్తూ ఆనందం వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచే విధంగా ఉద్యమం బిడ్డలం లక్షలాదిగా తరలివచ్చి బలోపేతం చేపడతామని సత్యనారా యణ మాట్లాడారు కార్యక్రమంలో భారీ సంఖ్యలో ముదిరాజ్ ముద్దుబిడ్డలు ముదిరాజ్ సంఘం సభ్యులు చింతల సత్యనారాయణ, వదునాల రాకేష్, వదునాల స్వామి, కుక్కదువు సందీప్, కుక్కదువు నాగరాజు, కుక్కదువు రవి, కుక్కదువు శంకర్, కుక్కదువు గణేష్, కుక్కదువు సంజీవ్, జింక భాస్కర్, జింక పవన్, జింక సుదర్శన్, ఇమ్మడి విజయ్, ఘనపురం సునీల్, కుక్కదువు ప్రేమ్ కుమార్, కుక్కదువు ప్రశాంత్, కుక్కదువు కరుణాకర్, సుధాకర్ పాల్గొన్నారు

### ఆషాఢ మాసం బోనాల వేడుకల్లో

## వివిధ ఆలయాలను సందర్శించుకున్న సొంటిరెడ్డి పున్నారెడ్డి







**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం, మహదేవపురం, రోడామేస్త్రి నగర్ డివిజన్ లలో గల వివిధ కాలనీలలో బోనాల వేడుకల సందర్భంగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి వివిధ అమ్మవారి ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మరలింగ ,శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసరెడ్డి ,భరత్, అన్వర్ ,జలీల్ మరియు కాలనీ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**మహాదేవపూర్ ఆగస్టు 9, (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్క రించి కేక్ కట్ చేశారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నగేష్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు నయుముద్దీన్, ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోటరాజబాపు, స్థానిక సర్పంచ్ హసీనా భాను, ఉప సర్పంచ్ తుంగల శ్రీజతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు




**మహాదేవపూర్, ఆగస్టు 9, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసి జెండాను ఎగరవేసి కొమరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు బి ఎన్ సంతోష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఐటీడీఏ పిఓ లెనిన్ వట్సల్ టోప్పో ఆదేశాల మేరకు అధికారిక కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో గిరిజన విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక సర్పం చ్ హసీనాబాను, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కట్కం అశోక్ తో పాటు పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ నగర్ కాలనీలో టీచర్ ఇంట్లో చోరీ

**16 తులాల బంగారం,30 తులాల వెండి ఆభరణాలు చోరీ**



**కామారెడ్డి రూరల్,ఆగస్టు 09 (నినాదం):**
కామారెడ్డి విద్యుత్ నగర్ కాలనీలో టీచర్ లావణ్య ఇంట్లో చోరీ జరిగింది. స్కూల్కు వెళ్లి తల్లి ఇంట్లో రాత్రి బస చేసిన ఆమె, మరుసటి రోజు ఇంటికి వచ్చేసరికి తాళం పగులగొట్టి ఉండగా గుర్తించారు. బీరువాలోని 16 తులాల బంగారం,30 తులాల వెండి ఆభరణాలు కనిపించలేదని దేవునిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ముల్కనూరు శివారులో రోడ్డు ప్రమాదం

**-ముగ్గురికి తీవ్ర గాయాలు**

**భీమదేవరపల్లి, ఆగస్టు 9 (నినాదం):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు శివారులోని సమ్మక్క సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి బైక్‌ను ఢీకొట్టడంతో పాటు సమీపంలోని కల్వర్టును ఢీకొనడంతో కారు నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కృష్ణ (36), తీవ్రంగా గాయపడగా, మరో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. బైక్‌పై ఉన్న సన్నిళ్ల నరేష్ (28) కూడా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కృష్ణ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ హక్కుల దినోత్సవం

### కొమురం భీం విగ్రహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి



**ఆమనగల్లు, ఆగస్టు 9(నినాదం):**
ప్రపంచ ఆదివాసీ గిరిజన హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో కొమురం భీం విగ్రహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు దేశ సంపదగా పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడుతూ తరతరాలుగా తమ సంస్కృతిని పరిరక్షిస్తున్న ఆదివాసీ, గిరిజనుల రాజ్యాంగ హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆదివాసీల ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం కలిసికట్టుగా పోరాడి వారి హక్కులను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు వస్పుల మనయ్య, యువజన కాంగ్రెస్ తాలూకా కార్యదర్శి అలీం, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, విజయ్ రాథోడ్, హరిలాల్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ ఖాదర్, రాగ్య నాయక్, ఆనంద్ నాయక్, శీను నాయక్, సురేష్ నాయక్, మెకానిక్ బాబా, రమేష్ నాయక్, గోపాల్ నాయక్, రాఘవేందర్, ఎన్‌ఎస్‌యూఐ ఫరీద్, అండేకర్ రాజు, నాసర్, శివ, అంజత్, కరీం, షాబుద్దీన్, కుమార్ ధోని తదితరులు పాల్గొన్నారు.